RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 139 | జూన్ 18 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 139 | JUN 18 Thursday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఇందిరమ్మ ఇండ్లలో వారికే ప్రాధాన్యం 2

# పవన్ కల్యాన్ వరంగల్ పర్యటన

### వీరాభిమానికి పరామర్శ



**వరంగల్ జనసంఘర్షణ**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ వరంగల్ జిల్లా పర్యటనలో మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రాణాంతకమైన అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న తన వీరాభిమాని నిరంజన్ (17) కోరికను నెరవేరుస్తూ, హనుమకొండలోని హనుమాన్ నగర్‌లో ఉన్న అతడి నివాసానికి బుధవారం పవన్ కల్యాణ్ స్వయంగా వెళ్లారు. తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నప్పటికీ, తనను కలవాలంటూ నిరంజన్ వ్యక్తం చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో పవన్ దృష్టికి రావడంతో ఆయన ఈ పర్యటనకు శ్రీకారం చుట్టారు. బాలుడి ఇంటికి చేరుకున్న పవన్ కల్యాణ్, నిరంజన్‌ను ఎంతో ఆప్యాయంగా హత్తుకుని ముద్దాడారు. ఆ సమయంలో తాను ఆరోగ్యంగా ఉన్నప్పుడు పవన్ పాటలకు వేసిన డాన్స్ వీడియోలను నిరంజన్

➤ మిగతా 2వ పేజిలో..

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి




**ఆరుట్ల జనసంఘర్షణ**
ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సమాజంలో మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని, పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్యే ఏకైక మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వ బడుల్లో చదువుకోవడం నామోషీ అనే అపోహను తల్లిదండ్రులు, విద్యార్థులు వీడాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ. 15 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ, కిచెన్ మరియు డైనింగ్ హాల్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి, పాఠశాల మైదానంలో వారితో కాసేపు సరదాగా ఫుట్‌బాల్ ఆడారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్మించామని, కార్పొరేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విద్య అనేది ఖర్చు కాదని, అది భావితరాల కోసం చేసే పెట్టుబడి అని ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేరుతో విడివిడిగా పాఠశాలలు ఏర్పాటు చేసి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని విమర్శించిన సీఎం, కులమతాల గోడలను బద్దలు కొట్టి అందరూ కలిసి చదువుకునేలా తమ ప్రభుత్వం 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల' విధానాన్ని తెచ్చిందని వివరించారు. ఈ కొత్త విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్త స్ఫూర్తినిస్తుందని చెప్పారు. తాను కూడా గ్రామీణ

➤ మిగతా 2వ పేజిలో..

# వైట్‌హౌస్‌పై భారీ ఉగ్రదాడికి వ్యూహం

**వాషింగ్టన్ జనసంఘర్షణ**
అమెరికా అధ్యక్ష భవనమైన వైట్‌హౌస్‌పై భారీ ఎత్తున ఉగ్రదాడికి వ్యూహం రచించిన ఒక ముఠా కుట్రను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అత్యంత చాకచక్యంగా భంగం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 80వ పుట్టినరోజును పురస్కరించుకుని వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన 'యూఎఫ్‌సీ' ఈవెంట్‌ను టార్గెట్ చేస్తూ, డ్రోన్లు మరియు స్నైపర్ గన్లతో దాడులు జరపాలని కొందరు దుండగులు పథకం వేశారు. అయితే అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టి అడ్డుకున్నాయి. ఈ ఘోర కుట్రకు సంబంధించి ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎఫ్‌బీఐ అధికారికంగా

➤ మిగతా 2వ పేజిలో..

# పహల్‌గాం తరహాలో మరో కుట్ర

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
భారతదేశంలో పుల్వామా తరహాలో మరో ఘోర ఉగ్రదాడికి కుట్ర పన్నిన పాకిస్తాన్ గూఢచారి సంస్థ 'ఐఎస్ఐ' మద్దతుదారులుగా భావిస్తున్న ఒక అంతర్జాతీయ ఉగ్రముఠాను ఢిల్లీ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా దేశ భద్రతకు ముప్పు కలిగించేలా వ్యవహరిస్తున్న ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ఆరుగురు ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన వారని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ దర్యాప్తులో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఘజియాబాద్‌లో పట్టుబడిన ఆరుగురిలో నలుగురు నిందితులు గతంలో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతాన్ని సందర్శించినట్లు పోలీసులు కనుగొన్నారు. అక్కడ నిఘా పెట్టి సేకరించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని వారు పాకిస్తాన్‌కు చేరవేసినట్లు అనుమానిస్తున్నారు. గతంలో జరిగిన పుల్వామా తరహాలోనే భారత్‌లో మరొక పెద్ద వినాశనానికి పాక్ ముఠాలు ప్రణాళికలు రచిస్తున్నాయనే కోణంలో నిఘా వర్గాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. భారత సైనికుల కదలికలను నిరంతరం గమనించేందుకు ఈ ముఠా ఢిల్లీ నుండి జమ్మూ వరకు ఉన్న ప్రముఖ రైల్వే స్టేషన్ల పరిసరాల్లో సోలార్ ఆధారిత రహస్య సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే

➤ మిగతా 2వ పేజిలో..

# రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మహిళలు మృతి

### ఉత్తర ప్రదేశ్‌లో విషాదం

**మధుర జనసంఘర్షణ**
ఉత్తర ప్రదేశ్‌లో ఒక కుటుంబంలో జరగాల్సిన పెళ్లి వేడుకల్లో ఘోర విషాదం నిండింది. బదౌన్ జిల్లా పరిధిలోని బరేలి-మధుర జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గర్వానా గ్రామానికి చెందిన ఎనిమిది మంది మహిళలు తమ ఇంట్లో ఈ నెల 29న జరగాల్సిన వివాహానికి బంధువులను ఆహ్వానించేందుకు ఒక ఈ-రిక్షాలో బయలుదేరారు. మార్గమధ్యంలో హైవేపై వెళ్తుండగా, ముందు వెళ్తున్న ఒక ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసేందుకు ఈ-రిక్షా డ్రైవర్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో నియంత్రణ కోల్పోయి, ఎదురుగా వేగంగా వస్తున్న మరో ట్రాక్టర్‌ను ఈ-రిక్షా బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర

➤ మిగతా 2వ పేజిలో..

# మోస్తారు వర్షాలు కురిసే అవకాశం

**విశాఖ పట్నం జనసంఘర్షణ**
తూర్పు విదర్భ నుండి తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తాంధ్ర వరకు ఒక ఉపరితల ద్రోణి విస్తరించి ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ బుధవారం వెల్లడించింది. ఈ ద్రోణి ప్రభావంతో గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే బాపట్ల, కర్నూలు, నంద్యాల

➤ మిగతా 2వ పేజిలో..

# సైబర్ నేరగాళ్లు సమాజానికి పట్టిన "పరాన్నజీవులు"



**న్యూఢిల్లీ గరుడధాత్రి**
దేశంలో రోజురోజుకూ మితిమీరిపోతున్న సైబర్ నేరాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమాయక ప్రజలను, పెట్టుబడిదారులను ఆకర్షించి, వారిని నమ్మించి కోట్లాది రూపాయలు కాజేసే సైబర్ నేరగాళ్లు సమాజానికి పట్టిన "పరాన్నజీవులు" అని న్యాయస్థానం అభివర్ణించింది. ఇలాంటి మోసాలకు పాల్పడే వారి విషయంలో చట్టాలు మరింత కఠినంగా వ్యవహరించాలని, వారు జైలు గదుల్లో ఉండడమే సమాజ శ్రేయస్సుకు అత్యంత అవసరమని స్పష్టం చేసింది. ఒక సైబర్ మోసం కేసులో

➤ మిగతా 2వ పేజిలో..

# పవన్ కల్యాన్ వరంగల్ పర్యటన

**మొదటిపేజీ తరువాయి..** చూపించగా, పవన్ ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. బాలుడి కుటుంబానికి పూర్తి భరోసా ఇస్తూ, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తిరుమల శ్రీవారి శేషవస్త్రాన్ని నిరంజన్‌కు కప్పి, భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమను అతడి తల్లిదండ్రులకు బహుకరించారు.

ఈ సందర్భనలో నిరంజన్ తనకు ఒక కుక్కపిల్లని పెంచుకోవాలని ఉందని చెప్పగా, పవన్ దాన్ని కొనిపిస్తానని హామీ ఇచ్చారు. అయితే ఇంటి యజమానులు అభ్యంతరం చెప్పే అవకాశం ఉందని నిరంజన్ తండ్రి తెలపడంతో, పవన్ కల్యాణ్ స్వయంగా ఆ ఇంటి ఓనర్లను పిలిపించి మాట్లాడి ఒప్పించారు. అలాగే ఆ కుటుంబ జీవనోపాధి వివరాలు అడగగా, గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పనిచేసేవాళ్లమని వారు చెప్పారు. దీనిపై స్పందించిన పవన్, ఆ కుటుంబానికి ఒక క్యాంటిన్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని అక్కడి జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులను ఆదేశించారు. ఈ పర్యటన అనంతరం పవన్ కల్యాణ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో స్పందిస్తూ.. నిరంజన్ చూపుతున్న అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతికూల పరిస్థితుల్లోనూ ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అతడు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని శ్రీ వేంకటేశ్వరస్వామిని, భద్రకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వరంగల్ పర్యటనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎనలేని ప్రేమను కురిపిస్తున్న తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నిరంజన్ పరామర్శ ముగిసిన వెంటనే పవన్ కల్యాణ్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన వెంట జనసేన నాయకులు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్‌కె సాగర్ తదితరులు పాల్గొన్నారు. పవన్ రాకతో హనుమకొండలోని ఆ ప్రాంతానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో
## ఆరుగురు మహిళలు మృతి

**మొదటిపేజీ తరువాయి..** ప్రమాద తీవ్రతకు ఈ-రిక్షా పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే అప్పటికే ఆరుగురు మహిళలు మృతి చెందగా, ఈ-రిక్షా డ్రైవర్ షానితో పాటు మరో ఇద్దరు మహిళలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, వారి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ-రిక్షా డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కాగా, ప్రమాదానికి కారణమైన రెండు ట్రాక్టర్ల డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణ ఘటనపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన ఉచిత వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించిన సీఎం, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మోస్తారు వర్షాలు
## కురిసే అవకాశం

**మొదటిపేజీ తరువాయి..** జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ అప్రమత్తం చేసింది. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల కింద, భారీ హోర్డింగ్‌ల వద్ద నిలబడకూడదని స్పష్టం చేసింది. రోడ్లపై తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు ఉరుముల శబ్దం వినబడగానే తక్షణమే సురక్షితమైన పక్కా భవనాల్లోకి ఆశ్రయం పొందాలని సూచించింది. వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని అధికారులు విజ్ఞప్తి చేశారు. కాగా, గత కొన్ని గంటలుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదైనట్లు సంస్థ వివరించింది. విజయనగరం జిల్లా వేపాడలో అత్యధికంగా 96.7 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు కాగా, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 72 మి.మీ., శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నంలో 69.01 మి.మీ., నర్సీపట్నంలో 66.5 మి.మీ., వజ్రపుకొత్తూరులో 65.8 మి.మీ., నంద్యాల జిల్లా టంగుటూరులో 64.4 మి.మీ., అనకాపల్లి జిల్లా బలిఘట్టం, రావికమతంలో 57.7 మి.మీ. చొప్పున, అలాగే శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో 45.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# సైబర్ నేరగాళ్లు సమాజానికి పట్టిన "పరాన్నజీవులు"

**మొదటిపేజీ తరువాయి..** నిందితుడికి సంబంధించిన వివిధ రాష్ట్రాల్లోని ఎఫ్ఐఆర్‌లను ఒకే చోటికి చేర్చాలంటూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మరియు జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం సైబర్ నేరాల నెట్‌వర్క్ తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరగాళ్ల బాధితులు దేశవ్యాప్తంగా చెల్లాచెదురుగా ఉంటారని, వీరు ఒక ప్రాంతంలో మోసానికి పాల్పడి వెంటనే మరో ప్రాంతానికి మారుతుంటారని ధర్మాసనం పేర్కొంది. "మీరు గుజరాత్‌లో ఒకరిని, ముంబైలో మరొకరిని, ఆపై దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి పాన్-ఇండియా స్థాయి నేరస్థుల పట్ల న్యాయస్థానాలు అత్యంత కఠినంగా ఉండాలి" అని సీజేఐ వ్యాఖ్యానించారు. నిందితుడు తదుపరి ఉపశమనం కోసం సంబంధిత హైకోర్టులను ఆశ్రయించవచ్చని పేర్కొంటూ ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. కోర్టుకు సమర్పించిన గణాంకాల ప్రకారం.. గడిచిన ఏడాది చివరి నాటికి కేవలం డిజిటల్ మోసాల వల్లే దేశంలో ప్రజలు ?3,000 కోట్లకు పైగా నష్టపోయారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇది సైబర్ నేరాల తీవ్రతకు అద్దం పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) నివేదికల ప్రకారం.. 2021 నుండి 2023 మధ్య కాలంలో దేశంలో సైబర్ మోసాలు ఏకంగా 63 శాతం మేర పెరిగి, నమోదైన కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. ఈ సైబర్ నేరాల జాబితాలో కర్ణాటక రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలవగా.. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలు ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# వైట్‌హౌస్‌పై భారీ ఉగ్రదాడికి వ్యూహం

**మొదటిపేజీ తరువాయి..** ప్రకటించింది. ఈ భారీ కుట్ర వెలుగుచూడటంలో నిందితుల్లో ఒకడైన 19 ఏళ్ల టైసెన్ ప్రాపర్ తల్లి అప్రమత్తత కీలక పాత్ర పోషించింది. తన కుమారుడు గూఢచర్యం చేయడం, పెద్ద ఎత్తున ఆయుధాల కొనుగోలుకు యత్నించడం మరియు హిట్ అండ్ రన్ మిషన్ల గురించి ఇతరులతో అనుమానాస్పదంగా మాట్లాడుతుండటాన్ని ఆమె గమనించింది. కొడుకు ప్రవర్తనపై అనుమానంతో ఆమె వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎఫ్‌బీఐ రంగంలోకి దిగి నిందితుల ఆట కట్టించింది.

ఎఫ్‌బీఐ దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. నిందితులు పేలుడు పదార్థాలతో కూడిన డ్రోన్లను వైట్‌హౌస్ పరిసరాల్లోని భవనాలపైకి పంపి పేల్చాలని, తద్వారా అక్కడ తీవ్ర భయాందోళనలు సృష్టించాలని ప్లాన్ చేశారు. ఆ తర్వాత భయంతో బయటకు పరుగులు తీసే సామాన్య ప్రజలపై స్నైపర్లతో కాల్పులు జరిపి భారీ నరమేధానికి ఒడిగట్టాలని స్కెచ్ వేశారు. ఇందుకోసం వీరంతా ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా రహస్యంగా ప్రణాళికలు రచించారు.

ఈ ఘటనపై ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ స్పందిస్తూ.. ఇదొక అత్యంత ప్రమాదకరమైన ఉగ్ర కుట్ర అని, సరైన సమయంలో అధికారులు స్పందించకపోతే భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని పేర్కొన్నారు. పట్టుబడిన నిందితులకు ఒకరితో ఒకరికి ముందస్తు పరిచయాలు లేవని, వీరంతా ప్రభుత్వ వ్యతిరేక భావజాలం ఉన్నవారని ఎఫ్‌బీఐ స్పష్టం చేసింది. ప్రముఖ లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఫైళ్ల విషయంలో ట్రంప్ యంత్రాంగం వ్యవహరించిన తీరుపై అసంతృప్తితో ఉన్నవారని, అలాగే వీరు యూదు వ్యతిరేకులని విచారణలో తేలింది. ప్రస్తుతం అరెస్ట్ అయిన ఐదుగురిపై తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన అధికారులు, ఈ కుట్ర వెనుక మరెవరి హస్తమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తును ముమ్మరం చేశారు.

## హరీశ్‌రావు వ్యాఖ్యలపై పొన్న ఆగ్రహం

**హైదరాబాద్** తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంక్షేమ శాఖల్లో జరిగిన మొత్తం టెండర్ల విలువే రూ. 2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనీస ఆధారాలు లేకుండా బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న శాఖలపై ఇలాంటి నిరాధారమైన విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. హరీశ్‌రావు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ప్రతిపక్షాలు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. వెనుకబడిన, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఇలాంటి తరుణంలో మాటలతో ఆయా వర్గాలను కించపరచవద్దని హితవు పలికారు. నిజాలు తెలుసుకోకుండా బురదజల్లే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

**మొదటిపేజీ తరువాయి..** ప్రాంతంలోని ప్రభుత్వ బడిలోనే చదువుకున్నానని, ఎందరో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సర్కారు బడుల నుంచే వచ్చారని సీఎం గుర్తుచేశారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీగా దరఖాస్తులు రావడంతో 'అడ్మిషన్లు లేవు' అని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఇక్కడి ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, రాష్ట్రంలో త్వరలోనే 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ప్రారంభిస్తామని ప్రకటించారు. 2034 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారు చేయడమే తమ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకురావడంపై జరిగిన విమర్శలను ప్రస్తావిస్తూ, యువతలో స్ఫూర్తి నింపేందుకే ఆయనను ఆహ్వానించామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం పారదర్శకంగా రూ. 680 కోట్లతో విద్యా కిట్ల పంపిణీకి టెండర్లు పిలిస్తే, కొందరు రాజకీయ స్వార్థంతో అందులో రూ. 2 వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ నిరాధారమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని సీఎం మండిపడ్డారు. రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి, ఈ నెల 19న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పలువురు జనసేన, కాంగ్రెస్ నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పహాల్‌గాం తరహాలో మరో కుట్ర

**మొదటిపేజీ తరువాయి..** వీరు ఢిల్లీలోని కంటోన్మెంట్ (కాంట్) ప్రాంతంతో పాటు, హర్యానాలోని సోనిపట్ రైల్వే స్టేషన్ల వద్ద ఇటువంటి నిఘా కెమెరాలను విజయవంతంగా అమర్చినట్లు అధికారులు గుర్తించారు. దీనితో పాటు, సైబర్ మోసాలు మరియు గూఢచర్యానికి సంబంధించిన మరో కీలక నెట్‌వర్క్‌ను కూడా పోలీసులు బయటపెట్టారు. భారతీయ ఫోన్ నంబర్లకు వచ్చే ఓటీపీలను (ఠూ) విదేశాల్లోని ఉగ్రవాద హ్యాండ్లర్లకు పంపిస్తూ, వారు ఇక్కడి నంబర్లతో వాట్సాప్ మరియు ఇతర సోషల్ మీడియా ఖాతాలను సులభంగా నిర్వహించుకునేలా ఈ ముఠా సహకరించింది. ఈ దారుణమైన పని కోసం వీరు ఒక్కో ఓటీపీకి ?500 నుండి ?5,000 వరకు వసూలు చేసినట్లు తేలింది. ఇందుకోసం దొంగిలించిన సిమ్ కార్డులను, గతంలోనే ఇతరుల పేర్లతో యాక్టివేట్ అయిన సిమ్‌లను ఉపయోగించినట్లు దర్యాప్తులో స్పష్టమైంది. పోలీసుల నిఘా కళ్లు కప్పేందుకు ఈ ముఠా ఆర్థిక లావాదేవీల్లో అత్యంత తెలివిగా వ్యవహరించింది. తమ సొంత బ్యాంకు ఖాతాలను ఉపయోగించకుండా, స్థానిక జనసేవా కేంద్రాలు, చిన్న దుకాణాల ద్వారా నగదు (క్యాష్) రూపంలోనే లావాదేవీలు జరిపినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ దేశద్రోహ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ కొనసాగుతోందని, దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు ముప్పు తలపెట్టే ఇటువంటి శక్తులపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లలో వారికే ప్రాధాన్యం

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా రెండో విడతలో గుడిసెల్లో నివసించే నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లో గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసె వాసులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించిన మంత్రి, ఇప్పటికే అందిన సుమారు 75 వేల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గుడిసె వాసులు గతంలో దరఖాస్తు చేసుకోని పక్షంలో వారికి మరొక అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండో విడతలో మొత్తం 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2,000 ఇళ్లను కేటాయించనున్నారు. వీటితో పాటు ప్రమాదకరమైన ఇంటి పైకప్పులు కలిగిన పేదలకు ఊరట కల్పించేందుకు 'రూఫ్ రీప్లేస్‌మెంట్' పథకానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చనున్నారు. శిథిలావస్థలో ఉన్న పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకురానున్నట్లు మంత్రి వివరించారు. ఈ ఇళ్ల నిర్మాణాలను 'బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్' (దీూజ) విధానంలో

# పాఠశాల, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు

- పాఠశాల బస్సులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.
- భద్రత ప్రమాణాలు పాటించని బస్సులపై చట్టపరమైన చర్యలు.
- విద్యార్థుల భద్రతలో రాజీ లేదు.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి: జూన్ 17 (జన సంఘర్షణ):
మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా పాఠశాల, కళాశాల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్ల పరిస్థితి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ డోర్, జీపీఎస్, సీసీ కెమెరాలు తదితర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిర్దేశిత నిబంధనలను పాటించని వాహనాలపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్యాలు, కళాశాలల నిర్వాహకులు, వాహన యజమానులు అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు వినియోగించరాదని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు అన్ని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# టీపీఎస్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయొద్దు

- ప్రజల మానస పుత్రికలైన ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి.
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు డిమాండ్ చేశారు.




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ):
రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మీకు భారతీయ జనతా పార్టీ తరఫున కొన్ని ముఖ్యమైన అంశాలను తెలియజేయదలిచాం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 100 టీపీఎస్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన తర్వాత కూడా కేవలం ఒకే టీపీఎస్ పాఠశాల ప్రారంభం కావడం ఆందోళన కలిగించే విషయం. రెండున్నర సంవత్సరాల్లో ఒక పాఠశాల నిర్మాణం పూర్తయితే, మిగిలిన 99 పాఠశాలలను నిర్మించడానికి ఎంత సమయం పడుతుందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలి. వాస్తవ పరిస్థితులను పక్కనపెట్టి భారీ ప్రకటనలు చేయడం వల్ల విద్యారంగానికి ఉపయోగం ఉండదు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా "మానస పుత్రిక" పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎంతో గొప్పగా ప్రచారం చేసింది. నేడు కాళేశ్వరం పరిస్థితి రాష్ట్ర ప్రజల కళ్లముందే ఉంది. అదే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి మానస పుత్రికగా ప్రచారం చేస్తున్న టీపీఎస్ పాఠశాలల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరించడం సరైంది కాదు. 100 పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాల్లో ఒక పాఠశాల మాత్రమే ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రుల మానస పుత్రికలను నిర్మించడం కంటే ప్రజల మానస పుత్రికలైన గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం కావాలి. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటికీ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి వంటి సమస్యలుకొనసాగుతున్నాయి.ఒక టీపీఎస్ పాఠశాలకు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేసే బదులు, ఆ నిధులను మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తే ప్రతి గ్రామ పాఠశాల నాణ్యమైన విద్యా కేంద్రంగా మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీపీఎస్ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థులు కొత్తగా వచ్చిన వారు కాదు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే అక్కడికి మారుతున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు మరింత బలహీనపడే ప్రమాదం ఉంది. అలాగే గతంలో ఏర్పాటు చేసిన అనేక గురుకుల పాఠశాలలు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వాటి సమస్యలను పరిష్కరించకుండా కొత్త ప్రయోగాలకు ప్రాధాన్యం ఇవ్వడం సమంజసం కాదు. ఇటీవల ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ విభాగాల్లో పనిచేసే సిబ్బందికి నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 వేతనం ఇవ్వడం కూడా పునఃసమీక్షించాల్సిన అంశం. కనీస వేతనాల స్ఫూర్తికి అనుగుణంగా వారికి న్యాయం చేయాలి. భారతీయ జనతా పార్టీగా రాష్ట్ర ప్రభుత్వానికి మా స్పష్టమైన విజ్ఞప్తి ఏమిటంటే, ముఖ్యమంత్రుల మానస పుత్రికల పేరుతో ఆర్భాట కార్యక్రమాలు నిర్వహించడం కాకుండా ప్రజల మానస పుత్రికలైన ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం టీపీఎస్ విధానాన్ని పునఃపరిశీలించి, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రాధాన్యం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.



# మెదక్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి రజతోత్సవ వేడుకలు

- అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి.
- అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.
- ఆలయ అభివృద్ధికి చేయూతగా రూ.2.11 లక్షల విరాళం.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ):
అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని అన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వైద్యరాజు పంతులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షల 11 వేల నగదు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లుబట్టి.ఉదయ్‌కుమార్, దీపక్ కుమార్, కాజా సోయల్ మొహియొద్దీన్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాంగు.స్వామి, చంద్రమోహన్ గౌడ్,మాయ మల్లేశం, జగదీష్, ఇందాద్, సాయి, ఇస్మాయిల్, గంజి నవీన్, ప్రసాద్, కిరణ్ గౌడ్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు 18న జర్నలిస్టులు చలో హైదరాబాద్

- నూరేళ్ళ శ్రీరామ్. జర్నలిస్టు లీడర్. సెల్:9666072721.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)
జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు, ఉచిత వైద్యం,పిల్లలకు ఉచిత విద్య, రెండేళ్ళ అడ్వర్టైజ్మెంట్ బిల్స్ చెల్లింపు వంటి పలు డిమాండ్స్ పై రేపు జూన్ 18వ తేదీన జరుగుతున్న "ఛలో హైదరాబాద్" ర్యాలీకి జర్నలిస్ట్‌లు రావాలని కోరుతున్నాను. ఇది జర్నలిస్టులందరి సమస్య. కావున ప్రతి జర్నలిస్టు బాధ్యతగా ఈ మహా ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రేపు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ఎదురుగా గన్ పార్క్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుంది.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులకు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17: (జన సంఘర్షణ):
మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన నర్సయ్య అనారోగ్య కారణంతో మరణించారు. ఇట్టి విషయాన్ని గమనించిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ కి తెలియజేయగా వారు నిజాంపేటకు చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ కొమ్మట బాబు, నసీరుద్దీన్, మహేందర్, పంజా బాబు, వై వెంకటేశం, రాజిరెడ్డి,సుధాకర్, ప్రశాంత్, సత్యనారాయణ, సురేష్ , చంద్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎండి నయీముద్దీన్ నియామకం



ఇల్లందు జూన్ 17 (జన సంఘర్షణ)
ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎండి నయీముద్దీన్‌కు కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ మైనార్టీ విభాగం జాతీయ కోఆర్డినేటర్ సైకిల్ నవాజ్ అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేసినట్లు నయీముద్దీన్ సగర్వంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నయీముద్దీన్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, మైనారిటీల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆయనకు దిశానిర్దేశం చేశారు. నయీముద్దీన్ నియామకం పట్ల ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కడంపై పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వయంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇల్లందు డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం. లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ




ఇల్లందు జూన్ 17 (జన సంఘర్షణ)
ఇల్లందు మండల తాహసిల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయంలో నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం. లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా సుదీర్ఘ సేవలు అందించిన ఆయన, పదోన్నతిపై ఇల్లందు డిప్యూటీ తహసీల్దార్‌గా ఇక్కడికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లందు మండల ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని నూతన డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించినందుకు కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# హుస్నాబాద్ గడ్డపై హరీష్ రావుకు ఘన స్వాగతం

- విజయమే లక్ష్యంగా ప్రశాంత్ రెడ్డి ధీమా

హుస్నాబాద్ జూన్ 17 (జన సంఘర్షణ)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కీలక నేత తన్నీరు హరీష్ రావు (హరీశన్న) కి గులాబీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చేరుకున్న హరీశన్నను బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ అగ్రనేత హరీష్ రావుకి ప్రశాంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సాదరంగా నియోజకవర్గంలోకి ఆహ్వానించారు. హరీశన్న రాకతో హుస్నాబాద్ అంతటా బిఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం, రాజకీయ కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో గులాబీ పార్టీకి తిరుగులేని ఆదరణ ఉందని, తప్పనిసరిగా మనదే విజయమని ఆయన స్పష్టం చేశారు.

**తెలంగాణ ఉద్యమ కాలం నుండి నమ్మకమైన సేవలు**

బి ఆర్ ఎస్ పార్టీకి నమ్మకమైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రశాంత్ రెడ్డి.. స్వరాష్ట్ర సాధనకై జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. కేసీఆర్ ఆశయాలకు, హరీశన్న దిశానిర్దేశానికి కట్టుబడి ఆయన పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. హరీష్ రావు ప్రశాంత్ రెడ్డిని అభినందిస్తూ.. క్యాడర్‌ను మరింత సమన్వయం చేసుకుంటూ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ స్వాగత కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు స్థానిక బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
తెలుగు దినపత్రిక
గురువారం 18 జూన్ 2026

# పేదలకు వరం సీఎం సహాయనిధి: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

- ప్రజా సేవే లక్ష్యంగా 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్

ఇల్లందు జూన్ 17 (జన సంఘర్షణ)

ఇల్లందు నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య స్పష్టం చేశారు. బుధవారం ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆర్థిక సాయం లేదా వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండలం పట్టణ పరిధికి చెందిన 55 మంది బాధితులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 56 మంది లబ్ధిదారులకు రూ. 56,06,496 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.






**ప్రజా సేవే లక్ష్యంగా 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్**

ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన వార్డు పరిధిలోని బాధితులకు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. లబ్ధిదారులను స్వయంగా సమన్వయం చేస్తూ, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా వారికి చెక్కులు అందేలా చూడటంలో కొర్లపాటి శివ కిరణ్ కీలక పాత్ర పోషించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, ఏఎంసి చైర్మన్ భానోత్ రాంబాబు లతో పాటు స్థానిక రెవెన్యూ అధికారి తహసీల్దార్ ఖాసీం తదితరులు పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ఉందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నేత దిండిగాల రాజేందర్

- దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

ఇల్లందు జూన్ 17 (జన సంఘర్షణ)

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం రూరల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల కీలక సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఏర్పాటు చేయబడినది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమింపబడిన నాయకులతో ఈ సదస్సును నిర్వహించారు. అదేవిధంగా, త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కూడా ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఈ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహణ కొరకు బూత్ స్థాయిలో నియమితులైన క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ సమాయత్త సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కీలకమైన పార్టీ సంస్థాగత సంప్రదింపుల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్తేజాన్ని నింపేందుకు విచ్చేసిన కేటీఆర్‌కి స్థానిక నాయకత్వం నుండి అపూర్వ స్పందన లభించింది.





**దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం**

ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ అధినేత కేటీఆర్‌కి ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ హెలిప్యాడ్ వద్ద అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. కేటీఆర్‌కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఖమ్మం గడ్డపైకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ ఆవిర్భావం నుండి నమ్మకంగా పనిచేస్తున్న దిండిగాల రాజేందర్ రాకతో హెలిప్యాడ్ పరిసరాలు గులాబీ శ్రేణుల నినాదాలతో హోరెత్తాయి. ఆహ్వాన కార్యక్రమం అనంతరం దిండిగాల రాజేందర్, కేటీఆర్‌తో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను ఎలా క్రియాశీలం చేయాలనే అంశాలపై కేటీఆర్ దిండిగాల రాజేందర్‌కు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని, అలాగే డిజిటల్ సభ్యత్వ నమోదులో ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా బూత్ లెవెల్ నాయకులు కష్టపడి పనిచేయాలని ఈ సమావేశం ద్వారా పిలుపునిచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో, కేటీఆర్ స్వాగత కార్యక్రమంలో దిండిగాల రాజేందర్‌తో పాటు టీబీజీకేఎస్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జాఫర్ ప్రత్యేకంగా పాల్గొని తమ సంఘం తరపున మద్దతును తెలియజేశారు. చివరగా ఈ సదస్సులో ఇల్లందు మండల పార్టీ సీనియర్ నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావు, ఇల్లెందు పట్టణ యువజన విభాగం ముఖ్య నాయకులు లలిత్ కుమార్ పాసి, మునిగంటి శివ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# దశాబ్దాల సాగు భూములకు హద్దులు నిర్ణయించి హక్కులు కల్పించాలి

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
- ఆదివాసీల భూముల్లో బయటి వ్యక్తుల బెదిరింపులు సహించం
- మామిడిగుండాల భూ సమస్యపై దశలవారీ ఆందోళనకు సిద్ధం

ఇల్లందు జూన్ 17 (జన సంఘర్షణ)

దశాబ్దాలుగా మామిడిగుండాల ప్రాంతంలో గిరిజన, ఆదివాసీ రైతులు సాగు చేసుకుంటున్న నెమరుగమ్ముల రాఘవేంద్రరావుకు చెందిన సీలింగ్ భూములను వెంటనే సదరు సాగుదారులకే కేటాయించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను గట్టిగా డిమాండ్ చేశారు. స్థానిక చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన భవనంలో బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల ముఖ్య నేతలు పాల్గొని గిరిజన రైతుల భూ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. మామిడిగుండాల పరిధిలో సుమారు 4,000 ఎకరాలకు పైగా ఉన్న నెమరుగమ్ముల రాఘవేంద్రరావు భూముల్లో గతంలోనే 2,500 ఎకరాలను స్థానిక సాగు రైతులకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదరు రాఘవేంద్రరావు కుటుంబానికి కేటాయించాల్సిన భూమి పోగా, మిగిలిన భూమిని సైతం ప్రస్తుతం సాగులో ఉన్న పేద గిరిజన రైతులకు ఇవ్వాలని తాము అనేక సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు చేస్తున్నామని గుమ్మడి నరసయ్య స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో సరైన హద్దులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టత లేకపోవడాన్ని కొందరు ఆసరాగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ భూములు తమవేనంటూ స్థానికంగా ఎటువంటి సంబంధం లేని కొంతమంది బయటి వ్యక్తులు వచ్చి, దశాబ్దాలుగా నమ్ముకుని సాగు చేసుకుంటున్న పేద గిరిజన రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూవివాదంపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రైతులకు గతంలో ఇచ్చిన భూములకు తక్షణమే సర్వే నిర్వహించి, హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సాగులో ఉన్న అర్హులైన గిరిజన, ఆదివాసీలందరికీ పూర్తిస్థాయిలో హక్కుదారు పట్టాలు పంపిణీ చేసి వారికి శాశ్వత భూ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని అఖిలపక్షం స్పష్టం చేసింది. పేద రైతుల భూ హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ విషయమై త్వరలోనే స్థానిక తహసీల్దార్, ఆర్డీవో, మరియు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్ష ముఖ్య నాయకులు నబి, భాస్కర్, లక్ష్మయ్య, సంజీవ్, సిలివేరి సత్యనారాయణ, వీరభద్ర, కృష్ణ, రాంబాబు, ఆర్ఎస్ బోస్ తదితరులు పాల్గొని గిరిజనుల పోరాటానికి తమ మద్దతును ప్రకటించారు.



# భద్రాచలంలో రూ. 4.29 లక్షల విలువైన గంజాయి పట్టివేత

- ఒకరు అరెస్ట్, మరొకరు పరారీ

భద్రాచలం జూన్ 17 (జన సంఘర్షణ)




భద్రాచలం పట్టణంలో పోలీసులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో కలిసి భద్రాచలం - కూనవరం రోడ్డులోని శ్రీ సుప్రియ హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం ఉదయం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ. 4.29 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన ఒక పల్సర్ మోటార్ సైకిల్‌ను పోలీసులు ఆపేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులను చూడగానే బైక్ వెనుక లగేజ్ బ్యాగ్‌తో కూర్చున్న వ్యక్తి కిందకు దిగాడు. అదే సమయంలో బైక్ నడుపుతున్న వ్యక్తి పోలీసుల కళ్లు గప్పి అక్కడి నుండి మోటార్ సైకిల్‌తో సహా వేగంగా పరారయ్యాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బైక్ దిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న లగేజ్ బ్యాగ్‌ను పంచుల సమక్షంలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ బ్యాగ్‌లో నాలుగు ప్యాకెట్లలో ప్యాక్ చేసి ఉన్న మొత్తం 8.580 కిలోల ఎండు గంజాయిని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడిని భద్రాచలం సుందరయ్య నగర్ కాలనీకి చెందిన పర్సిక నాగేశ్వరరావు (45)గా నిర్ధారించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు ఈ గంజాయిని ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయించేందుకు రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ కేసులో బైక్‌పై పారిపోయిన ప్రధాన నిందితుడు (కొనుగోలుదారు) కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు భద్రాచలం టౌన్ ఎస్ఐ వి. సతీష్ కేసు నమోదు చేయగా, దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ (భద్రాచలం ఇన్‌చార్జ్) వెంకటప్పయ్య నిందితుడిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ మాట్లాడుతూ.. భద్రాచలం డివిజన్ పరిధిని గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు తాము ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. గంజాయి విక్రయదారులు, రవాణాదారులు, మధ్యవర్తులు, వినియోగదారులపై నిరంతర నిఘా ఉందని, ఇప్పటికే వారి పూర్తి వివరాలు సేకరించామని హెచ్చరించారు. త్వరలోనే ప్రత్యేక దాడులు నిర్వహించి నెట్‌వర్క్ మొత్తాన్ని చట్టం ముందు నిలబెడతామన్నారు. యువత భవిష్యత్తును పాడుచేసే మాదకద్రవ్యాల వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, నిల్వలపై ప్రజలకు ఏమాత్రం సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# జనారంజని





**మాల్య శ్రీ రచించన** "జనరంజని" కావ్యం సమకాలీన తెలుగు సాహిత్యంలో ఒక విశిష్టమైన, ఆలోచనత్మకమైన ప్రక్రియగా నిలుస్తుంది. నవయుగ వేమనగా పేరుగాంచిన మాల్య శ్రీ , ప్రాచీన వేమన పద్యాల స్ఫూర్తితో.. నేటి సమాజానికి, సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో ఆటవెలది చందస్సును ఎంచుకోవడం ఈ కావ్యానికి ప్రధాన బలం,

ఈ కావ్యం గురించిన సమగ్రమైన పరిశోధనాత్మక సమీక్ష, విశ్లేషణ

**రూపం- శైలి ఆటవెలది చందస్సు**

వేమన పద్యాలు ఎంతటి క్లిష్టమైన తత్వాన్నైనా, సామాజిక అంశాల నైనా సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా ఆటవెలది చందస్సులో చెప్పడం జరిగింది. అదే బాటలో మాల్యశ్రీ కూడా " జనరంజని " కావ్యంలో ఆటవెలది పద్యాలను ఎంచుకున్నారు. గేయ కవిత్వం, వచన కవిత్వం వైపు మొగ్గు చూపుతున్న ఈ కాలంలో, చందోబద్ధమైన పద్యాలను, అందునా ఆటవెలది ఎంచుకొని అలబోకుగా రాయడం మాల్య శ్రీ కవితా పటిమను, భాషా ప్రావీణ్యాన్ని తెలియజేస్తుంది.

**పరిశోధనాత్మకత - సామాజిక స్పృహ**

ఈ కావ్యం కేవలం కల్పనలకు పరిమితం కాలేదు. ఇందులో పరిశోధనాత్మకమైన సామాజిక విశ్లేషణ ఉంది. మనిషి ప్రవర్తన సమాజంలో జరుగుతున్న మార్పులు, మానవ సంబంధాల క్షీణత, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలోని లోపాలను వేమన తరహాలోనే సూటిగా నిశితంగా విమర్శించారు. కవి సమాజంలో ఒక అంత శోధన చేసి, వాటి పరిష్కారాలను కూడా తన పద్యాల ద్వారా సూచించారు

**మకుటం :" కళ్ళ కాదు సుమా కవుల మాట "**

మీరు ప్రస్తావించినట్లుగా ఈ కావ్యంలోని చివరి మకుటం " కళ్ళ కాదు సుమా కవుల మాట " అనేది అత్యంత ఆకర్షణీయంగా శక్తివంతంగా ఉంటుంది. కవులు చెప్పే మాటలు వారు రాసే కవిత్వం ఎప్పటికీ అబద్ధాలు కావు, కల్పనలు అసలే కావు. అవి సమాజం యొక్క వాస్తవ ప్రతిబింబాలు. ఒక కవి సమాజంలో చూసిన, అనుభవించిన సత్యాలని పద్యాల రూపంలో కుమ్మరిస్తాడు. కాబట్టి కవుల మాటల్లో అంతరార్థం శాశ్వతమైనది, సత్యం అని ఈ మకుటం ద్వారా కవి గట్టిగా నొక్కి చెప్పారు. ఈ మకుటం ప్రతిపద్యానికి ఒక ప్రత్యేకమైన బలాన్ని సందేశాత్మకతను ఇస్తుంది.

**సందేశాత్మకత**

వేమన శతకంలో " నీతి, భక్తి, సాంఘిక విమర్శ," ప్రధానమైన అంశాలుగా ఉన్నట్లే " జనరంజని " కావ్యాల్లో కూడా నైతిక విలువలను పెంపొందించే పద్యాలు అధికంగా ఉన్నాయి. మనిషిలో మానవత్వం, సహనం, దయ, పరోపకారం గుణం వంటివి ఉండాలని, చెడు మార్గాలను విడనాడాలని కవి హితబోధ చేశారు.

**ముగింపు**

మొత్తంగా పరిశీలిస్తే, మాల్య శ్రీ " జనరంజని " కావ్యం ప్రాచీన పద్య సౌరభాన్ని, ఆధునిక సామాజిక ఆలోచనలను మేళవించి రాసిన ఒక అద్భుతమైన సృష్టి,. ఆట వెలది పద్యాల ద్వారా తెలుగు సాహిత్యానికి, ముఖ్యంగా పద్య ప్రియులకు మాల్య శ్రీ అందించిన ఒక అనితర సాధ్యమైన కానుక. " కళ్ళ కాదు సుమా కవుల మాట" అనే నినాదం , నిజంగానే కవిత్వానికి ఉన్న శక్తిని, సమాజం పట్ల కవికి ఉన్న బాధ్యతను చాటి చెబుతుంది. తెలుగు సాహిత్యంలో వేమన పద్యాల సరసన నిలిచి స్థాయిని, మన్ననలను అందుకోగల శక్తి ఈ కావ్యానికి ఉంది.

**సమీక్ష: విశ్లేషణ**
**బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల. 9346505167**

# విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి దోపిడీ అరికట్టాలి

- ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి
- బోడెంకి చందు
- సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్

మంచిర్యాల జిల్లా, చెన్నూరు, జూన్ 17(జనసంఘర్షణ):



సిపిఎం చెన్నూరు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఉమారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బోడెంకి చందు సిపిఎం జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి ఫీజుల దోపిడి జరుగుతున్నదని, వీటి నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్యం, నిరుద్యోగం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లస్థలాలకు పట్టాలు, పేదలకు 14రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అందించడం లాంటి తదితర ప్రజా సమస్యలపై ఈనెల నుంచి ఆగష్టు వరకు క్షేత్ర స్థాయి పర్యటనలను చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రాథ మిక పాఠశాలలనుంచి విశ్వ విద్యాలయాల వరకు ఏండ్ల తరబడి పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పర్నీచర్, టాయి లెట్లు, కాంపౌండ్ వాల్లు, క్రీడా సామాగ్రి, లైబ్రరీలు లేని పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నాయన్నారు. వసతి గృహాల్లో సౌకర్యాలు లేవని, ఇట్లాంటి పరిస్థితుల్లో బడ్జెట్లో కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయన్నారు. కేజీటు పీజీ ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. మరో పక్క ప్రయివేటు విద్యా సంస్థల్లో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఈ విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఎందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావటం లేదని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో పర్యటనలు, ప్రచార ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ రంగ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ప్రొఫెసర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితర సిబ్బంది కొరతతో పాటు నిధుల లేమి తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్క కార్పొరేట్ ఆస్పత్రులు, స్కూల్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని విమర్శించారు. వైద్య, విద్య ఖర్చులు భరించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం, విద్య పట్ల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రయివేటు హాస్పిటల్స్, స్కూల్ ఆశ్రయిస్తున్నారని చెప్పారు. ప్రయివేటు ఆస్పత్రులలో స్కూల్లలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్మా పున్నం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఎం నాయకులు సిడం సమ్మక్క, గావిడి భూదేవి,తుమ్మ రేణుక, మనుమశీడ్ల అనసూర్య, బండారి రాజేశ్వరి, బొందన్న, యామిని, మదనక్క, స్వరూప, బాణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలుల, ప్రాథమిక పాఠశాల బలోపేతం కావాలి

- వయసులను బట్టి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రతినిధి( జన సంఘర్షణ)





ప్రాథమిక పాఠశాలలు అంగన్వాడీలు మరింత బలోపేతం కావాలని, అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ,ప్రాథమిక పాఠశాలలను డిఆర్డిఓ, డీఈవో, డిడబ్ల్యూఓ, గ్రామ సర్పంచ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోనీ చిన్నారులతో ముచ్చటించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అంగన్వాడిలలో ప్రీ స్కూల్స్‌లో, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ లతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. అంగన్వాడీలలో, ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడి టీచర్లు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల వయస్సును బట్టి అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని అధికారులు ఆదేశించారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి, ఎంఈఓ తారా సింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ఆర్.వి ఓవర్సీస్‌కు అరుదైన గౌరవం

- గ్లోబల్ వేదికపై మెరిసిన 'ఆర్వి ఓవర్సీస్'.. అధినేత వినోద్‌కు అంతర్జాతీయ గౌరవం
- వినోద్ లీడర్‌షిప్‌కు అంతర్జాతీయ గుర్తింపు: 'ఎడిన్‌బర్గ్ నేపియర్ యూనివర్సిటీ' అవార్డు కైవసం
- తక్కువ టైమ్‌లోనే గ్లోబల్ బ్రాండ్‌గా మార్చిన వినోద్: ఆర్వి ఓవర్సీస్ ఖాతాలో మరో ఘనత
- విదేశీ విద్యా రంగంలో వినోద్ మార్క్.. పార్టనర్ మీట్ 2026లో ప్రత్యేక అవార్డు

హైదరాబాద్ జూన్ 17 (జన సంఘర్షణ)

విదేశీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కలలను సాకారం చేస్తూ, గ్లోబల్ ఎడ్యుకేషన్ రంగంలో నమ్మకమైన బ్రాండ్‌గా ఎదిగిన 'ఆర్వి ఓవర్సీస్' సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. భాగ్యనగరంలోని ప్రముఖ హోటల్ హయత్ ప్లేస్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ఎడిన్‌బర్గ్ నేపియర్ యూనివర్సిటీ పార్టనర్ మీట్ 2026" వేదికపై ఆర్వి ఓవర్సీస్ సంస్థను ఘనంగా సత్కరించారు. ఈ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సులో ఎడిన్‌బర్గ్ నేపియర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులు ఆర్వి ఓవర్సీస్ అందిస్తున్న అత్యుత్తమ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. విద్యార్థులకు సరైన గైడెన్స్ ఇస్తూ, గ్లోబల్ ఎడ్యుకేషన్ రంగంలో అద్భుతమైన ప్రమాణాలు పాటిస్తున్నందుకు గానూ ఈ అవార్డు, గౌరవాన్ని సంస్థ ప్రతినిధులకు అందజేశారు.







### బ్రాండ్‌గా మార్చిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ 'వినోద్'

ఆర్వి ఓవర్సీస్ సాధించిన ఈ విజయ ప్రస్థానం వెనుక ఆ సంస్థ వ్యవస్థాపకుడు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ వినోద్ కృషి ఎంతో ఉంది. చాలా తక్కువ కాలంలోనే తనదైన మేనేజ్‌మెంట్ స్కిల్స్, నిరంతర ఆవిష్కరణలతో సంస్థను అగ్రపథంలో నిలిపారు. ఎంతోమంది విద్యార్థులకు అంతర్జాతీయ విద్యను చేరువ చేస్తూ, క్వాలిటీ సర్వీస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన వినోద్.. నేడు 'ఆర్వి ఓవర్సీస్'ను ఓవర్సీస్ కన్సల్టెన్సీ రంగంలో ఒక తిరుగులేని పవర్‌ఫుల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దారు. ఈ అవార్డు అందుకోవడంపై ఆర్వి ఓవర్సీస్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలిసికట్టుగా పనిచేస్తూ, రాబోయే రోజుల్లో మరికొంత మంది విద్యార్థులు తమ గ్లోబల్ ఎడ్యుకేషన్ కలలను సాకారం చేసుకునేలా మరింత పారదర్శకంగా, పటిష్టంగా సేవలు అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సదస్సు ముగింపులో ఎడిన్‌బర్గ్ నేపియర్ యూనివర్సిటీ ప్రతినిధులు, ఆర్వి ఓవర్సీస్ బృందం, విద్యా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని విదేశీ విద్యలో వస్తున్న నూతన మార్పులు, విద్యార్థులకు కల్పించాల్సిన అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ గౌరవం దక్కడం పట్ల ఆర్వి ఓవర్సీస్ కుటుంబ సభ్యులకు, అధినేత వినోద్ కు పలువురు విద్యావేత్తలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో బిల్డింగ్ పైనుంచి దూకిన విద్యార్థిని

నిర్మల్/జూన్ 17/(జన సంఘర్షణ)





బాసర ట్రిపుల్ ఐటీలో బుధవారం సంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థిని గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసినట్లు స్థానికులు తెలిపారు. యాజమాన్యం బయటకు రాకుండా గోప్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రమాదంలో అమ్మాయి నడుము విరిగి తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు ధ్రువీకరించారు. ప్రస్తుతం విద్యార్థిని నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

# అమ్మ మాట అంగన్వాడి బడిబాట



కోటగిరి / జూన్ 17/జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ వెంకటరమణ ప్రారంభించారు. గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అమ్మబాట అంగన్వాడి బాట పై అవగాహన సదస్సును కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పవతి విట్టల్ పటేల్ అంగన్వాడీ టీచర్లు, బాలలక్ష్మి, స్వరూప, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మూసివేసిన ప్రభుత్వ బడులను వెంటనే కొనసాగించాలి

- సిపిఎం మెదక్ జిల్లా కమిటీ డిమాండ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)



మూసివేసిన ప్రభుత్వ బడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యధావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కే.నర్సమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 903 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 70 వేల మంది విద్యార్థుల విద్యా హక్కును నేటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఒక జిల్లా, ఒక రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అక్షరాసులై ఉంటే అన్ని స్థాయిలలో అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది కానీ నేటి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యా హక్కుపై దాడి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంచలంచలుగా ప్రభుత్వ బడులను తొలగిస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరంచేస్తుందన్నారు. ప్రస్తుతము 30 పాఠశాలలు మూసివేయబడ్డాయని మరో 115 పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం తొలగించడానికి సిద్ధపడుతుందని ఈ యొక్క ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.ప్రభుత్వ బడులను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం మౌలిక వసతులు కల్పించి, ఉచిత విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులకు అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, బడులను మోసివేయడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే పరోక్షంగా ప్రైవేటు విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం దారులు తెరిచినట్టేనని ఆమె మండిపడ్డారు. ప్రైవేటు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాల లోపాలు ఉన్నాయి. మంచినీరు లేవు, మూత్రశాలలు లేవు, మధ్యాహ్న భోజన వంటశాలలు లేవు, అన్ని పాఠశాలల్లో విద్యను బోధించడానికి, అలాగే ఆటలు ఆడించడానికి సరిపడా ఉపాధ్యాయులు, పీ టీ టీచర్లు లేకపోవడం తో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి పాఠశాలకు లైబ్రరీలను, ఆట స్థలాన్ని, ఆటలా వస్తువులను అందించాలి. ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పేదొకటిగా,చేసేది మరొకటిగా ఉంటుంది. సమాజంలో ఉన్న ప్రతి పౌరునికి చదువుకునే ప్రాథమిక హక్కు ఉంది. ఈరోజు ఆ హక్కును రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తూ ప్రభుత్వ బడులను తొలగిస్తూ మండలానికి ఒక పాఠశాలను నిర్మిస్తామని గొప్పలు చెబుతూ పేదల విద్యార్థుల జీవితాల్లో మంటలు రేపుతుందన్నారు. గ్రామాలు, తండాల నుండి మండల కేంద్రాలకు వెళ్లి చదవాలి అని అంటే పేద తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఇది సాధ్యం కాదన్నారు. దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతారు. నిరక్షరాస్యత మరింత పెరిగే రాయడం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతము గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి విద్యార్థులకు విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల తొలగింపులను ఆపాలని, ఇప్పటికే తొలగించిన పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఒకవేళ ప్రభుత్వం పాఠశాలల తొలగింపుకు పూనుకుంటే భవిష్యత్తులో పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఐక్యం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని జిల్లా కమిటీ ధ్వారా రాష్ట్ర ప్రభుత్వంని హెచ్చరిస్తునట్లు అన్నారు.

# రాయన్‌పల్లి గ్రామంలో నీటి ఎద్దడికి చెక్

- సర్పంచ్ ఈగ స్రవంతి రాజు చొరవ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ);

మెదక్ మండలం రాయన్ పల్లి 5వ వార్డులో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యకు గ్రామ సర్పంచ్ ఈగ స్రవంతి రాజు తక్షణ చర్యలు చేపట్టి పరిష్కారం చూపించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్, సమన్వయం చేసి సింగిల్ ఫేజ్ మోటార్‌ను ఏర్పాటు చేయించారు. మోటార్ ఏర్పాటు అనంతరం వార్డులో నీటి సరఫరా సక్రమంగా కొనసాగడంతో ప్రజలకు తాగునీటి సమస్య తీరింది. ఈ చర్యతో భవిష్యత్తులో కూడా నీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ ఈగ స్రవంతి రాజు చొరవను అభినందిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



జన సంఘర్షణ
గురువారం
18 జూన్ 2026

# ఏబీవీపీ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ముట్టడి

◆ **అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మెదక్ శాఖ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.**



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)

ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల లేమి వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు. మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య క్రమంగా దూరమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైవేటు విద్యాసంస్థల కార్యక్రమాలకు హాజరవడం ద్వారా ప్రైవేటు శక్తులకు ప్రోత్సాహం ఇస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తగ్గించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో కేవలం కొద్ది పాఠశాలలకే పరిమితం చేసే ప్రయత్నాలను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని, అయితే ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసి రెండు లేదా మూడు మండలాలకు ఒకే పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ, పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగడం విద్యార్థుల హక్కు అని, ప్రభుత్వం ముందుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియపై పునరాలోచన చేసి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఆదర్శ్, అర్జున్, సాయికుమార్, చంద్రశేఖర్ తేజ, వంశీ, శివదత్త, రెడ్డి అరవింద్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ – 2026 అమలుపై మెదక్ జిల్లా ప్రజలకు అవగాహన

◆ **కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17: (జన సంఘర్షణ)

భారత సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2026 ఏప్రిల్, 1 2026 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు.. మెదక్ జిల్లా లోని 492 గ్రామ పంచాయితీలలో ఈ నూతన నియమాల ప్రకారం ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీకి అందజేయడం తప్పనిసరి. అని తెలిపారు. చెత్తను వేరు చేయకుండ ఇస్తే గ్రామ పంచాయతీ సిబ్బంది తీసుకోరు. ఎవరైనా రోడ్లమీద చెత్త వేస్తే రూ.500 ఫైన్ విధించ బడును. అని వివరించారు. గతంలో చెత్తను మూడు రకాలుగా వేరు చేసేవారు. అయితే ప్రస్తుతం నాలుగు రకాలుగా వర్గీకరించాలి.

1.566(తడి వ్యర్థాలు):కట్ చేసిన కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పండ్ల వ్యర్థాలు, పూలు, ఆకులు, ఇతర జీవ వ్యర్థాలు.

2.566 (పొడి వ్యర్థాలు):పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, లోహాలు, గాజు, చెక్క, వస్త్రాలు మరియు ఇతర రీసైక్లింగ్ చేయదగిన వ్యర్థాలు.

3. (పారిశుధ్య వ్యర్థాలు):డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు, కండోమ్స్, ఇతర వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వ్యర్థాలు.

4. 5 5 5 (ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు):వాడిన ఇంజెక్షన్లు, మెడికల్ వ్యర్థాలు, రసాయన మందుల ఖాళీ డబ్బాలు, రంగుల డబ్బాలు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, ఎలక్ట్రికల్ వైర్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఫ్రిజ్లు, వాషింగ్ మెషీన్లు, రైస్ కుక్కర్లు, ఎయిర్ కూలర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలు. గ్రామ స్థాయిలో సర్పంచ్లు, వార్డు సభ్యులు లీడ్ ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విధిగా దీనిని పాటించాలి. గ్రామ స్థాయి అధికారులు దీని గురించి తమ స్టేక్ హోల్డర్స్ కు వివరించాలి. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ కోసం ఉపయోగించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలి. సేకరించిన చెత్తను గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలన్నారు. తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి. పొడి చెత్తను పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, మెటల్, గాజు, చెక్క మరియు వస్త్రాలుగా వేరు చేసి గుర్తింపు పొందిన రీసైక్లింగ్ ఏజెన్సీలకు పంపించాలి. ఇందుకోసం గ్రామ పంచాయతీలు సమీపంలోని ప్లాస్టిక్, ఇతర స్క్రాప్ డీలర్లు లేదా రీసైక్లింగ్ సంస్థలను గుర్తించి వాటితో ఒప్పందాలు చేసుకోవాలి. శానిటరీ చెత్తను నిబంధనల ప్రకారం ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయాలి. ప్రత్యేక జాగ్రత్త



చెత్తను కూడా వేరు చేసి అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలి. డంపింగ్ యార్డులలో వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే విధానాన్ని గణనీయంగా తగ్గించడం ఈ నూతన నియమాల ప్రధాన లక్ష్యం. అదేవిధంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు అనగా 20,000 చదరపు మీటర్లకు పైగా నిర్మాణ విస్తీర్ణం కలిగిన సంస్థలు, రోజుకు 40,000 లీటర్లకు పైగా నీటి వినియోగం చేసే సంస్థలు లేదా రోజుకు 100 కిలోగ్రాములకు పైగా వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను స్వయంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సి ఉంటుంది. మన జిల్లాలో నేటి వరకు (11) బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆన్లైన్ సైట్ పోర్టల్ లో రిజిస్టర్ కాబడినాయి. మెదక్ జిల్లాలోని సర్పంచ్ లు,వార్డ్ మెంబర్స్, అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 అమలులో భాగస్వాములు కావాలని, గ్రామాలను పరిశుభ్రంగా మరియు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

# పిల్లలను ప్రతినిత్యం గుడికి పంపాలి : విద్యారణ్య భారతి స్వామి








పొతంగల్/జూన్ 17/(జన సంఘర్షణ)

పిల్లలను గుడికి పంపితే జ్ఞాపకశక్తి ఏకాగ్రత, పెరిగి మంచి ఆలోచనలు వస్తాయని హంపీ విరూపాక్ష పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి అన్నారు. పోతంగల్ మండల , కేంద్రంలోని బాలాజీ మందిరం వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు.

**ప్రత్యేక కార్యక్రమాలు...**

ఆలయంలో ఉదయం నుంచి హన్మంత్ రావు జోషి, శ్రీనివాస్ జోషి, రామ్ శర్మ సుధీర్ త్రిపాఠి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ.. ముఖ్యంగా పిల్లలలో మంచి ఆలోచనలు రావాలంటే రోజు గుడికి పంపాలన్నారు. 41రోజులు ప్రతిరోజు గుడికి పంపితే వారి జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. పిల్లలు గుడికి వెళ్ళిన తర్వాత దేవుని చిన్న శ్లోకాలు నేర్పాలని ఆయన సూచించారు. గణపతి ఆలయానికి వెళ్తే వక్రతుండాయ మహాకాయ అని.. విష్ణువు దగ్గరికి వెళ్లినప్పుడు శాంతాకార భుజాగ శ్రేయనం వంటి శ్లోకాలు చెప్పాలన్నారు. భక్తులు ప్రతినిత్యం భగవంతుని నామస్మరణ చేస్తే అంతా మంచి జరుగుతుందన్నారు. అనంతరం విద్యారణ్య భారతి స్వామికి నోట్ బుక్స్, పెన్నులతో తులాభారం వేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణీ

◆ **బాన్సువాడ ఇంచార్జ్ బిజెపి ఎన్నారై శశాంక్ తరపున.....**

కోటగిరి/జూన్ 17/(జన సంఘర్షణ)

కోటగిరి గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏముల నవీన్, అలపాటి హరికృష్ణ, పాకాల సాయిలు, సాయికుమార్ గౌడ్ పాల్గొని యువతను క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు తెలిపారు. యువ క్రీడాకారులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలు యువత అభివృద్ధికి తోడ్పడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ముగింపు దిశగా ధాన్యం కొనుగోళ్లు

◆ **జిల్లా రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు.**
◆ **507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు.**
◆ **కేంద్రాలలో కొనుగోలు పూర్తి.**
◆ **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)

ధాన్యం కొనుగోలు ముగింపు దిశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. ఈరోజు వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో దేవరింటి పార్వతమ్మ-శేఖరప్ప దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (జన సంఘర్షణ)



మెదక్ మండల్ చిత్రియాల్ గ్రామానికి చెందిన మంగలి మహిపాల్ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారి కుటుంబానికి 5,000-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరి సురేష్ సర్పంచ్, మాజీ సర్పంచ్ సులోచన, మాజీ ఉప సర్పంచ్ శేకయ్య సునీత, వార్డ్ మెంబర్ సూర్య మంగళ సత్యం కిషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రక్కు చోరీ కేసులో నిందితుల అరెస్ట్

జన సంఘర్షణ 17-6-2026




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం ఈనెల 13వ తారీఖున నారాయణపురం గ్రామంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఈరోజు మధ్యాహ్నం చోరీకి పాల్పడిన నిందితులను అశ్వరావుపేటలోని పాపిడి గూడెం రోడ్ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా పట్టుకొని విచారించగా వారి వివరాలు ..

1. కట్టూరి సుందర బాబు, ఆర్.ఓ పి అంకంపాలెం గ్రామం, జిలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
2. జక్కుల చిన్ని అలియాస్ నాగేశ్వరరావు, ఆరో. ఓ నారాయణపురం గ్రామం, అశ్వరావుపేట మండలం
3. నరదల ప్రసాద్, ఆర్, ఓ నారాయణపురం గ్రామం అని వీరు ముగ్గురు గత కొంతకాలంగా తమ జల్సాలకు అలవాటు పడి, ఆర్థిక పరిస్థితులు బాగాలేనందున ఎక్కడైనా ఒంటరిగా పార్క్ చేయబడిన ట్రాక్టర్ విడిభాగాలు దొంగలిస్తున్నారని, అట్టి దొంగలించిన వాటిలో ఈరోజు బత్తుల నాగేశ్వరరావుకు చెందిన ట్రాక్టర్ ట్రైలర్ ను సత్తుపల్లి పట్టణంలో ఎవరికైనా అమ్మేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అంకంపాలెం గ్రామంలోని ఒక పామాయిల్ తోటలో నుండి దాచు మించిన ట్రైలర్ను తన ట్రాక్టర్ ఇంజన్‌తో పాటుగా బయటకు తీసి అశ్వరావుపేట మీదుగా సత్తుపల్లి వెళ్లే క్రమంలో పాపిడి గూడెం మీదుగా అశ్వరావుపేటలోకి వస్తుండగా అక్కడే వాహన తనిఖీ చేస్తున్న పోలీసులు వారిని పట్టుకొని విచారించగా వారి నేరం ఒప్పుకొని, దొంగలించబడిన ట్రక్కుతో పాటు మరో ట్రాక్టర్ యొక్క ట్రైలరు అదే విధంగా డబల్ బ్లేడ్ డిస్క్‌ను కూడా దొంగలించినారని చెప్పి నేరం ఒప్పుకోగా నిందితుల వద్ద నుండి అట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత నిందితులను దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం హాజరు పరచడమైనది.

# మెదక్ అంటే డాక్టర్ మైనంపల్లి రోహిత్

- అభివృద్ధి అంటే కాంగ్రెస్.
- మెదక్ అభివృద్ధి సారథి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.
- ఎంజి ఎన్ఆర్ ఎంఆర్ఈజీఎస్ కింద 7 కోట్ల 50,000 రూపాయలు నిధులు తెచ్చి 81 పాఠశాలలకు రక్షణ గోడలు.
- 10 ఏళ్లు బి ఆర్ ఎస్ చేయలేనిది 2 ఏళ్లో సాధించిన నాయకుడు





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 17(జన సంఘర్షణ)

మెదక్ ప్రజా సేవయే పరమావధి"అని నమ్మే నాయకుడు, మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. మెదక్ జిల్లా భవిష్యత్తు అయిన పిల్లల భద్రత కోసం, గ్రామ పాలనకు వెన్నెముక అయిన స్కూలు భవనాల రక్షణ కోసం ఎమ్మెల్యే పట్టుబట్టి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద 7 కోట్ల 50 వేల రూపాయలు. తీసుకువచ్చారు. దీనితో 81 పాఠశాలలు,చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మంజూరైంది. ఇది కేవలం నిధులు కాదు -ఎమ్మెల్యే దూరదృష్టి, ప్రజలపై ప్రేమకు నిదర్శనం. గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో మెదక్ పిల్లలు గోడలు లేని స్కూళ్లలో, భద్రత లేని ప్రాంగణాల్లో చదువుకున్నారు. కానీ డా. రోహిత్ రావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఫైళ్లు కదిలించారు, అధికారులతో సమన్వయం చేశారు,

మండలాల వారీగా ఎమ్మెల్యే కానుక:

1. పాపన్నపేట: 21 పనులు - రూ.2.00 కోట్లు
2. శంకరంపేట - 18 పనులు - రూ.1.57 కోట్లు
3. హవేలీ ఘనపూర్ - 17 పనులు - రూ.1.38 కోట్లు
4. రామాయంపేట - 8 పనులు - రూ.75 లక్షలు
5. నిజాంపేట- 7 పనులు - రూ.45 లక్షలు.
6. మెదక్- 5 పనులు - రూ.50 లక్షలు
7. నర్సింగి- 5 పనులు - రూ.35 లక్షలు.

ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాటల్లో ఆయన లక్ష్యం: "నా కల ఒక్కటే - మెదక్ బిడ్డ ప్రతి ఒక్కరూ సురక్షితంగా, గౌరవంగా చదువుకోవాలి. పాఠశాల గోడ లేకపోతే పిల్లల భద్రత ప్రశ్నార్థకం. గత ప్రభుత్వం ఈ చిన్న విషయం కూడా పట్టించుకోలేదు. కానీ నేను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం మెదక్ అభివృద్ధిలో ఒక్క ఇసుక రేణువు కూడా వృథా కానివ్వను. విద్య, వైద్యం - ఇవి రెండూ నా ప్రాణం. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఈ 7 కోట్ల పని చేయిస్తూనే, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం" అని ఆవేదనతో అన్నారు. ఈ వార్త తెలియగానే మెదక్ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు సంబరాలు చేసుకుంటున్నారు. "10 ఏళ్లు మోసం చేసిన బి ఆర్ ఎస్ కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు రోహిత్ అన్న" అని ప్రజలు కొనియాడుతున్నారు. కోట్ల నిధులు తెచ్చి పనులు చేస్తున్న మీలాంటి నాయకులు మాకు కావాలి, కేవలం ఆరోపణలు చేసే నాయకులు వద్దు.

# సిరిసిల్లలో పానీపూరి కలకలం: 20 మంది ఆసుపత్రి పాలు







సిరిసిల్ల/జూన్ 17/(జన సంఘర్షణ)

సిరిసిల్ల నియోజకవర్గంలో పానీ పూరీ తిన్న 20 మంది ఆసుపత్రి పాలైన ఘటన స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. నియోజకవర్గంలోని తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్‌లో పానీ పూరి తిని వీరందరూ అస్వస్థతకు గురయ్యారు. ఇందులో పన్నెండు మంది చిన్నారులు నిన్న రాత్రే అస్వస్థతకు గురై, చికిత్స కోసం ఆసుపత్రిలో చేరగా, బుధవారం మరో ఎనిమిది మంది పెద్దవాళ్లు కూడా ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కేసీఆర్ నగర్‌లో ఓ వ్యక్తి తోపుడు బండిపై నిత్యం పానీ పూరీ విక్రయిస్తుంటాడు. పిల్లలు, పెద్దలు అనేక మంది ఇతని బండి వద్ద పానీ పూరీ తింటుంటారు. అయితే నిన్న సాయంత్రం ఇక్కడ పానీ పూరీ తిన్న పన్నెండు మంది చిన్నారులు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. దీంతో అస్వస్థతకు గురైన పిల్లలను వారి తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల్లో రిషికేష్ అనే బాలుడికి తీవ్ర జ్వరం రావడంతో ఫిట్స్ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తూ మెరుగైన చికిత్స అందిస్తున్నారు. అస్వస్థతకు గురైన పెద్దవాళ్ళ, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని, అందరూ వేగంగా కోలుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు. ఫుడ్ పాయిజన్ ఈ పరిస్థితికి కారణంగా ప్రాథమికంగా వైద్యులు భావిస్తున్నారు. ఈ ఘటనతో కేసీఆర్ నగర్ కాలనీకి చెందిన ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పానీ పూరీ తినడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందా..? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా..? అనే అంశంపై బాధిత పిల్లల తల్లిదండ్రులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, ఓబీసీల ఆరాధ్య దేవుళ్ళు

కోటగిరి/జూన్ 17/(జన సంఘర్షణ)

ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు, ఓబీసీల ఆరాధ్య దేవుళ్ళు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రిగా ఉన్న ఆయన 4% రిజర్వేషన్ మైనార్టీలకు చేసిన గొప్ప మహనీయులు అని అప్పటి ముఖ్య మంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యంతో ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ మైనార్టీలకు చేసి మైనార్టీలకు ఒక ఆరాధ్య దేవుడిగా నిలిచారు అని, నిజామాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎంఏ వహీద్ భాయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనల మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంత్రిగా చేసిన ఘనత ఆయనకు దక్కిందని అదేవిధంగా మైనార్టీలకు గతంలో ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా తెలంగాణలో 4% రిజర్వేషన్ చేసిన ఘనత వారికి దక్కిందని అన్నారు, మైనార్టీలకు 4% రిజర్వేషన్ చేయటం వల్ల ఎంతోమంది ఈరోజు అభివృద్ధి చెందిన ఘనత ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో ఉన్న మైనార్టీలు అందరూ మాజీ మంత్రి ప్రభుత్వ



సలహాదారులు షబ్బీర్ అలీ వెంటనే ఉంటారని ఆయన నాయకత్వంలో పనిచేస్తారని ఆయన కోసమే పని చేస్తారని ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని బలపరచడంలో ప్రత్యేక కృషి చేస్తామని ఆయన అన్నారు. మైనార్టీల పర్సంటేజీ ప్రకారం మైనార్టీలో ఇంకొక మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరడం జరిగింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు అన్నీ వర్గ ప్రజల కోసం అన్ని కుల మతాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా మాజీ మంత్రి షబ్బీర్ అలీ కుల మతాలకు అతీతంగా అందరికీ ఆదర్శంగా నిలిచారని అందరి కోసం పనిచేస్తున్న గొప్ప మహనీయులని అన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీల స్కీమును అమలు చేస్తూ ప్రజలకు అందేలా చెయ్యటం చాలా గర్వకారణం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దశలో కొనసాగడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి అద్భుతంగా ఉందని కొని ఆడడం జరిగింది.

# ఇంటెలిజెంట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ కార్యకర్త దేవరాజ్

జన సంఘర్షణ 17-6-2026



ఖమ్మం రీజినల్ ఇంటిలిజెంట్ అధికారిగా పనిచేసిన రామోజీ రమేష్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందినారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం ఇంటిలిజెంట్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన అయమహాత్మ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు. వారు అశ్వరావుపేట మండలం చిలకల గండి ముత్యాలమ్మ అమ్మవారు వినాయకపురం, గుబ్బల మంగమ్మ అమ్మవారి దేవస్థానానికి కుటుంబ సమేతంగా ఈరోజు వచ్చి దేవుని దర్శించుకోవడం జరిగినది ఖమ్మం రీజియన్ నుండి వివిధ హోదాలలోనున్న అధికారులు కూడా సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఇంటిలిజెన్సీ ఇన్చార్జి నున్నా శ్రీనివాసరావు, ఈ నియోజకవర్గ వివిధ మండలాల ఫీల్డ్ ఆఫీసర్స్ విజయకుమార్, శరత్, కృష్ణారావు పాల్గొనడం జరిగినది.

# కోటగిరిలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా ఆలయాల్లో హుండీ చోరీ



కోటగిరి/జూన్ 17/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా దేవాలయాల్లో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ఇద్దరు దుండగులు ఆలయంలోకి చొరబడి రెండు హుండీలను చోరీ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కోటగిరిలోని శ్రీ అయ్యప్ప, సాయిబాబా దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి నల్లని ముసుగు ధరించి ఆలయంలోకి చొరబడ్డారు. దేవాలయంలోని గర్భగుడి తాళాలు పగలగొట్టి, గర్భగుడిలో ఉన్న రెండు హుండీలను తీసుకొని పరారయ్యారు. దేవాలయం పక్కనే ఉన్న కాలువలో హుండీల తాళాలు పగల కొట్టి డబ్బులను తీసుకువెళ్లారు. హుండీలను అక్కడే కాలువలో పడేశారు. దేవాలయానికి సంబంధించిన తాళాలను వ్యవసాయ పొలాల్లో అక్కడక్కడ పడేశారు. దేవాలయం కమిటీ సెక్రటరీ నిశాంత్ ఫిర్యాదు మేరకు క్లూస్ టీంను రంగంలోకి దించి వివరాలను సేకరిస్తున్నామని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామన్నారు. హుండీలనుంచి సుమారుగా రూ.40 వేలకు పైగా ఉండవచ్చని చెప్పారు.

# బోధన్: నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బోధన్/జూన్ 17/(జన సంఘర్షణ)



తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో బుధవారం బోధన్ ఆర్టీవోకు వినతిపత్రం అందజేశారు. టీజీవీపీ బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్ మాట్లాడుతూ.. ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

రుద్రూర్/జూన్ 17/(జన సంఘర్షణ)



ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని బోధన్ ఏసీపి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రూర్ మండలంలోని రాయకూర్ క్యాంపు గ్రామంలో 10 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపి శ్రీనివాస్ మాట్లాడుతూ దొంగలను అరికట్టడంలో, నేరాల ఎంతో కెమెరాలు నియంత్రణలో సీసీ దోహదపడతాయని వివరించారు. గ్రామాల్లోని ప్రధాన కూడలీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కెమెరాలకు దాతగా ముందుకు వచ్చిన పరుచూరి సాంబులుకు కృతజ్ఞతలు సామ్రాజ్యం, తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై పి.సాయన్న, గ్రామ సర్పంచ్ పరుచూరి పద్మ గోపాల్ రావు, ఉప సర్పంచ్ అర్షియా బేగం, రుద్రూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్ర శేఖర్, సొసైటీ చైర్మన్ సంగమేశ్వర రావు, వార్డ్ మెంబర్ మాధవ రావు, సెక్రటరీ సునీత,గ్రామ ప్రజలు విజయ్ కాంత్, శ్రీనివాస్ రావు, రేఖ రాణి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
18 జూన్ 2026

## వికాసం వైపు విద్యాశాఖ...ఆరుట్ల సభలో సీఎం రేవంత్

**● వికాసం వైపు విద్యాశాఖ.....**




రంగారెడ్డి/జూన్ 17/(జన సంఘర్షణ)

విద్యాశాఖను ప్రక్షాళన చేసి విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్యను పేదలకు అందించడంతో పాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఉన్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్లతో అత్యాధునిక వసతులతో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ను ఇవాళ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని ఇది పేదలు చదివే పాఠశాలలు అనే అపోహలు తొలగించిచేందుకు టీపీఎస్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు.పాల్గొన్నారు.

## బస్వాపూర్‌లో గొర్రెల మృతి ఘటన బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆర్థిక సాయం

కామారెడ్డి/జూన్ 17/(జన సంఘర్షణ)



ఇటీవల బస్వాపూర్ గ్రామానికి చెందిన కాందూరి సాయిలుకి చెందిన 140 గొర్రెలు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనను గ్రామ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. ఈరోజు బస్వాపూర్ గ్రామాన్ని సందర్శించిన షబ్బీర్ అలీ బాధితుడు కాందూరి సాయిలు ని పరామర్శించి, రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిగిలిన గొర్రెలకు వెంటనే వైద్య సేవలు అందించాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బస్వాపూర్ సర్పంచ్ తుడుం పద్మ, భిక్నూర్ సర్పంచ్ రేఖ, గుర్జకుంట సర్పంచ్ సంతోష్ రెడ్డి, భిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాగారెడ్డి, సిద్దారములు, జీవన్, ఎంఆర్ఓ, వెటర్నరీ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్..

**● పన్నెండు మందిపై కేసులు**



హైదరాబాద్/జూన్ 17/(జన సంఘర్షణ)

ఉస్మానియా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది. బీడీఎస్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను ర్యాగింగ్ చేశారనే ఆరోపణలపై ఫైనల్ ఇయర్కు చెందిన 12మంది విద్యార్థులపై కేసు నమోదైంది. కాలేజ్ ప్రిన్సిపల్ సంజీవ్సంగ్ యాదవ్ ఫిర్యాదు మేరకు సుల్తాన్బజార్ పోలీసులు ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. కాలేజ్ యాజమాన్యం ర్యాగింగ్కు పాల్పడిన స్టూడెంటు 6నెలల పాటు సస్పెండ్ చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు, ఈ 12 మంది కాక ఇంకెవరి హస్తమైనా ఉందా అనే విషయం లోతు గా ఆరా తీస్తున్నారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్ కళ్యాణ్..

హనుమకొండ/జూన్ 17/(జన సంఘర్షణ)



జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండకు చెందిన నిరంజన్ అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి. ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా.. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం..

## గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్/జూన్ 17/(జన సంఘర్షణ)

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. అప్పులు పుడుతలేవంటాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తుత లేదని చెబుతాడ. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడతడా? అందుకే మన రాష్ట్రంపై పెత్తనం కోసం పక్క రాష్ట్రం నాయకులు కుట్ర చేస్తున్నారు. సింగరేణిలో కార్మికుల కష్టాలు తెలుసుకునేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకుంటున్నారు. కార్మికులకు కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం, ఆఫీసర్లు ఇబ్బంది పెడుతున్నారు. సింగరేణిని కాపాడేందుకు బీజేపీ ఎక్కువ బొగ్గు బ్లాకులు కేటాయించాలి. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కార్మికుల హక్కుల కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ పోరాటం చేస్తుంది. కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు బంద్ పెట్టి అడ్డుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలను సింగరేణి కార్మికులు కలవద్దా? కార్మికులకు ఏ పార్టీ వారితోనైనా మాట్లాడే హక్కు ఉంది. కానీ సింగరేణి యాజమాన్యం పోలీసులను తీసుకొచ్చి మమ్మల్ని అడ్డుకుంటున్నారు. అసలు సింగరేణి క్యాంపస్ లోకి పోలీసులే రావద్దు. కానీ వాళ్లను తీసుకొచ్చారంటే వీళ్లు ఎంత తప్పు చేసి ఉంటారు? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి, రాహుల్ గాంధీ కూడా ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులతో మీటింగ్ లు పెట్టలేదా? మీ మాటలు నమ్మి కోల్ బెల్ట్ ప్రాంతంలో కాంగ్రెస్ ను గెలిపించారు. కానీ మీరు గెలిచాక గ్లౌజ్ లు, షూస్, మెషీన్లు ఏదీ నాణ్యత లేకుండా అయిపోయింది. గనుల్లో కి వెళ్లే కార్మికులకు కనీసం ఆక్సిజన్ కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఏమైనా అడిగితే గత ప్రభుత్వం మీద నెట్టేసి డబ్బులు లేవు అంటున్నారు. సింగరేణి కార్మికులకు మాట ఇచ్చే ముందు ఇవ్వన్నీ మీకు తెలియవా? కనీసం నీళ్లు, గాలి ఇచ్చే సోయి కూడా లేదు. ప్రాథమిక సౌకర్యాలు కూడా ఇవ్వటం లేదు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ కావటంతోనే చిన్న చిన్న సౌకర్యాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వీటన్నింటినీ ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నాది ప్రశ్నించే తత్వం. నేను 20 ఏళ్లుగా సింగరేణి కార్మికులతో కలిసి పనిచేస్తున్నా. తెలంగాణ ఉద్యమంలో అగ్గిరాజేసి రాష్ట్రం సాధించుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా కేసీఆర్‌తో మాట్లాడి మీ కోసం పనిచేశా. ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగాల కోసం నేను చేసిన పోరాటంతో 19 వేల ఉద్యోగాలు నడుచుకుంటూ వచ్చాయి. మహిళలకు సింగరేణిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. నేను ఎప్పటికీ సింగరేణి బిడ్డనే. ఎక్కడున్న కార్మికుల కోసమే కొట్లాడుతా. సింగరేణి కార్మికులను ఆఫీసర్లు ఇబ్బంది పెడుతుండటం చాలా బాధాకరం. ఆఫీసర్లకే తమ హక్కులు కాపాడుకునేందుకు యూనియన్లు ఉన్నాయి. అలాంటిది కార్మికులకు తమ హక్కులు కాపాడుకోవటానికి యూనియన్లు ఉండొద్దా?






కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని...చిన్న వాటికే మెమో లు అంటూ పరేషాన్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నా. వన్ విజన్ అన్నట్లుగా ఉండాలి. కానీ ఇక్కడ రెండు విజన్లు అన్నట్లుగా పనిచేస్తున్నారు. మీ కారణంగా మైన్ లో కార్మికులు సంతోషంగా లేరు. ఆఫీసర్లు మానవీయకోణంలో ఆలోచించాలి. డిజీల్ కుంభకోణంలో పైన ఉన్న పెద్దవాళ్లు చిన్న ఆఫీసర్లను ఇబ్బంది పెడితే రియాజ్ నేనే వాళ్ల హక్కుల కోసం పోరాటం చేశాం. కార్మికుల హక్కులు, వారికిచ్చే సౌకర్యాలు, భద్రత కోసం ఆఫీసర్లే తమ పై అధికారులతో కొట్లాడాలి. ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మనల్ని రానివ్వొద్దని ప్రయత్నం చేస్తున్నారు. కానీ తల్లి కాంగ్రెస్ తోనే పోరాటం చేసి...తెలంగాణను సాధించుకున్నాం. ఇప్పుడున్న ఈ పిల్ల కాంగ్రెస్ ఎంత? ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. ఢిల్లీకి అప్పు కోసం పోతే చెప్పులు ఎత్తుకుపోయే వాళ్లను చూసినట్లు చూస్తున్నారని అంటాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫోన్ ఎత్తటం లేదని చెబుతాడు. మొన్నటికీ మొన్న నేను హిట్లర్ లాంటి వాడినంటూ గొప్పగా చెప్పుకుంటున్నాడు. అసలు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడుతాడా? ఆయన బేలా మాటల కారణంగానే ఆంధ్రాలో ఉండే నాయకులు మనపై పెత్తనం చెలాయించేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తే 11రోజులు అన్నం తినలేదన్న పవన్ కళ్యాణ్ మళ్లీ తెలంగాణలో రాజకీయాలు చేస్తాడంట.

వాళ్లను మనం అడ్డుకుంటున్నామంట. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ పవన్ కళ్యాణ్ వారంలో మూడు రోజులు హైదరాబాద్ లోనే ఉంటున్నారు. మన ముఖ్యమంత్రి బేలగా మాట్లాడుతుంటే పక్క రాష్ట్రం వాళ్లు పెత్తనం కోసం వస్తున్నారు. అందుకే మన సంపద మనం కాపాడుకునేందుకు మనమంతా మేలుకోవాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ సింగరేణికి కొత్త బ్లాక్ లు ఇవ్వాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం మూసుకుపోతున్న అండర్ గ్రౌండ్ మైనింగ్ ను తెరవాలి. బొగ్గు బ్లాక్ లలో షాఫ్ట్ వేస్తే అవి ఇంకొక 50 ఏళ్ల వరకు నడుస్తాయి. ఓపెన్ కాస్ట్ మైనింగ్ అంటే కుదరదు. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేయాల్సిందే. అండర్ గ్రౌండ్ మైనింగ్ కారణంగా పర్యావరణ పరిరక్షణతో పాటు వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. సింగరేణి కార్మికులకు కష్టాలపై మాట్లాడాల్సిన ఏఐటీయూసీ మౌనంగా ఉంది. సింగరేణి డబ్బులతో నిర్మించిన మెడికల్ కాలేజ్ లో 25 శాతం సీట్లు కార్మికుల పిల్లలకు ఇవ్వాలి. కానీ ఐదు శాతం కూడా ఇవ్వటం లేదు. దీనిపై ఏఐటీయూసీ నేతలు మాట్లాడటం లేదు. సింగరేణి కార్మికుల పిల్లలు చదువుకునేందుకు మంచి స్కూల్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణిని కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం. మా ట్రేడ్ యూనియన్ హెచ్ఎంఎస్. రకరకాల కారణాలతో నేను కొత్తగా పార్టీ పెట్టాల్సి వచ్చింది. మా పార్టీకి మీ ఆశీర్వాదం కావాలని బాయిబాట కార్యక్రమం ద్వారా ఇక్కడకు వచ్చాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు మీ మద్దతు కావాలని వచ్చాను. మీరు కష్టంలో ఉన్నప్పుడు నేను మీకోసం పోరాటం చేస్తాను. మిమ్మల్ని ఆఫీసర్లు ఇబ్బంది పెడితే ఒక్క ఫోన్ చేయండి. మేము వచ్చి మీకోసం పోరాటం చేస్తాం.

## గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కిన చోరీల ముఠా

**● భారీగా చోరీ సొత్తు స్వాధీనం**




కామారెడ్డి/జూన్ 17/(జన సంఘర్షణ)

వరుస ఆస్తి నేరాలకు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చోరీలు, మొబైల్ ఫోన్ దోపిడీలు, మోటార్ సైకిల్ చోరీలకు పాల్పడిన ఇద్దరు ముఠా సభ్యులను కామారెడ్డి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని, మొత్తం 12 కేసులను ఛేదించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారం అందడంతో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై సాయి కృష్ణ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. విచారణలో నిందితులు తలిపిరియా రూబిన్ సింగ్ అలియాస్ రాసింగ్ (23), మంగళ్ సింగ్ (21)గా గుర్తించారు. వీరిద్దరూ రాజీవ్ నగర్ కాలనీకి చెందినవారే. గంజాయి, మద్యం వ్యసనాలు, ఇతర ఖర్చుల కోసం డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సంచరిస్తూ మోటార్ సైకిల్ చోరీలు, మొబైల్ ఫోన్ దోపిడీలు, పర్సుల దొంగతనాలు, పట్టర్ లిఫ్టింగ్ వంటి నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి ఆరు మోటార్ సైకిళ్లు, 23 మొబైల్ ఫోన్లు, రెండు డెస్క్ టాప్ కంప్యూటర్లు సహా పెద్ద మొత్తంలో చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా చోరీ సొత్తును కొనుగోలు చేసిన రిసీవర్లుగా ముజాహిద్ (25), రాజేందర్ లను కూడా పోలీసులుఅరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. చోరీ చేసిన మొబైల్ ఫోన్లను సాఫ్ట్ వేర్ సహాయంతో అన్లాక్ చేయించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఇందుకు కామారెడ్డికి చెందిన సమీర్, శివ అనే వ్యక్తుల సహకారం తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నలుగురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. కేసులను విజయవంతంగా ఛేదించి, వరుస ఆస్తి నేరాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న కామారెడ్డి సీసీఎస్, టౌన్ పోలీస్ బృందాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. వాహనాలను ఎల్లప్పుడూ సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయడంతో పాటు స్టీరింగ్ లేదా వీల్ లాక్లను ఉపయోగించాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లలో స్కీన్ లాక్, ట్రాకింగ్ వంటి భద్రతా సదుపాయాలను తప్పనిసరిగా యాక్టివేట్ చేసుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, మాదకద్రవ్యాల వినియోగం లేదా నేర కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co